అసలు లక్ష్యం సల్మాన్

- ఆయన ఇంటి వద్ద రెక్కీ నిర్వహించిన బిష్ణోయ్ గ్యాంగ్
- భద్రత ఎక్కువ ఉండడంతో ష్రాఫ్ వైపు మళ్లిన గురి

ముంబై: బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై జరిగిన కాల్పుల ఘటనలో దర్యాప్తు అధికారులు కీలక విషయాలను వెల్లడించారు. ఈ దాడిలో అసలు లక్ష్యం టైగర్ ష్రాఫ్ కాదని, బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ అని పోలీసు వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సల్మాన్ ఖాన్ నివాసం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉండటంతో దుండగులు తమ ప్రణాళికను మార్చుకుని, తక్కువ భద్రత ఉన్నట్లు భావించిన టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం బాలీవుడ్ ప్రముఖుల భద్రతపై మరోసారి ఆందోళన రేకెత్తిస్తోంది.

సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద రెక్కీ

పోలీసు వర్గాల సమాచారం ప్రకారం.. కాల్పులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు తొలుత ముంబైలోని బాంద్రాలో ఉన్న సల్మాన్ ఖాన్ నివాసం వద్ద రెక్కీ నిర్వహించారు. అయితే అక్కడ భారీగా పోలీసు బందోబస్తు ఉండటంతో దాడి ప్రణాళికను అమలు చేయలేకపోయినట్లు తెలుస్తోంది.

అనంతరం టైగర్ ష్రాఫ్ ఆదివారాల్లో జుహూలోని ఫుట్‌బాల్ మైదానానికి వస్తుంటాడనే సమాచారాన్ని సోషల్ మీడియా పోస్టులు, అభిమానుల ఖాతాల ద్వారా సేకరించినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ సమాచారంతో టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకున్న నిందితులు, ఆయన ఫుట్‌బాల్ మైదానం నుంచి కారులో బయలుదేరుతున్న సమయంలో కాల్పులు జరిపినట్లు కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో నటుడు క్షేమంగా బయటపడినప్పటికీ, ఆయన డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి గాయపడినట్లు తొలుత వెలువడిన వార్తలు తెలిపాయి. ఈ కాల్పుల ఘటనకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం ఉందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన అనంతరం సామాజిక మాధ్యమాల్లో వెలువడిన బాధ్యత స్వీకరణ పోస్టులు, సల్మాన్ ఖాన్‌తో పనిచేసే వారికి చేసినట్లు పేర్కొన్న హెచ్చరికలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.

ఐదుగురు అరెస్టు.. కోర్టుకు తరలింపు

ఈ కేసులో ప్రధానంగా కాల్పులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు నిందితులను రాజస్థాన్‌లోని కోటాలో పోలీసులు అరెస్టు చేశారు. వీరిని రేహాన్ అలియాస్ సుక్కా, రితిక్ కుర్మి అలియాస్ రోషన్, ఫూల్ సింగ్‌గా గుర్తించారు. బుధవారం ముంబైలోని 37వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, అక్టోబర్ 31 వరకు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఇదే కేసులో ఆయుధాల సరఫరా, రవాణాకు సంబంధించి ఢిల్లీ, హర్యానా ప్రాంతాల్లో మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో దర్యాప్తు పరిధి విస్తరించింది. కాల్పులకు ఉపయోగించిన తుపాకులు ఇంకా పూర్తిగా స్వాధీనం కాలేదని, నిందితులు రెండు మొబైల్ ఫోన్లను ధ్వంసం చేసినట్లు దర్యాప్తు అధికారులు కోర్టుకు వివరించారు.

ఆయుధాల సరఫరాపై ఆరా

కాల్పుల ఘటనలో ఉపయోగించిన ఆయుధాలను సమకూర్చిన నెట్‌వర్క్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ వ్యవహారంలో ఢిల్లీ, హర్యానా, పంజాబ్ ప్రాంతాలకు సంబంధించి కీలక ఆధారాలను పరిశీలిస్తున్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. నిందితుల మధ్య సంబంధాలు, ఆయుధాలు ముంబైకి ఎలా చేరాయి, దాడి అనంతరం పరారయ్యేందుకు ఎవరు సహకరించారనే అంశాలపై విచారణ సాగుతోంది. మరోవైపు, సల్మాన్ ఖాన్ నివాసం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం.

కాక్రోచ్‌లను కట్టడి చేసేందుకు బిజెపి వ్యూహం

మనతెలంగాణ/హైదరాబాద్: ఓటర్ల జాబితా సవరణ ('సర్') ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ, కాక్రోచ్‌లు చేస్తున్న రాద్ధాంతాన్ని తిప్పికొట్టేందుకు గురువారం వ్యూహరచన చేయనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. పార్టీ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, ఇతర సీనియర్ నాయకులు హాజరవుతారని బుధవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

2029 నాటికి డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం

దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన
కేంద్ర హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ: 2029 డిసెంబర్ 31 నాటికి దేశం నుంచి మాదకద్రవ్యాల ముప్పును నిర్మూలించేందుకు సమష్టిగా పోరాడాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. బుధవారం న్యూఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక స్థూపం వద్ద నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న ఆయన.. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సిబ్బందికి నివాళులర్పించారు. అనంతరం దేశవ్యాప్త మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. గడువులోగా మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించడానికి నిరంతర పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు దేశవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగా అమిత్ షా న్యూఢిల్లీలో సుమారు 90 మంది పోలీసు బైక్ రైడర్లతో కూడిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పలు రాష్ట్రాలకు చెందిన పోలీసు సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ, ఐటీబీపీ, ఎన్ఎస్‌జీ వంటి కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో పాటు ఆర్‌పీఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎన్ఐఏ సంస్థల ప్రతినిధులు కూడా ఇందులో భాగస్వాములయ్యారు. 'డ్రగ్స్‌పై పోరాటం' నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర బలగాలకు చెందిన బైక్ రైడర్లు గుజరాత్‌లోని ఏక్తా నగర్‌కు చేరుకుని అక్టోబర్ 31న నిర్వహించనున్న ఏక్తా పరేడ్–2026లో పాల్గొననున్నారు.

రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీని సందర్శించిన రూబియో

- ముకేశ్ అంబానీ కుటుంబంతో అమెరికా విదేశాంగ మంత్రి భేటీ
- వంతారా, గ్రీన్ ఎనర్జీ కేంద్రాల్లో పర్యటన

జామ్‌నగర్: అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో గుజరాత్‌లోని రిలయన్స్ ఇండస్ట్రీస్ జామ్‌నగర్ కేంద్రాలను బుధవారం సందర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పేర్కొంటున్న ఒకే ప్రాంగణ రిఫైనరీ పర్యటనను ప్రారంభించిన రూబియోకు పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ ఆయన వెంట ఉన్నారు. అంబానీ ఆతిథ్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అధికారులు 'ప్రైవేటు పర్యటన'గా పేర్కొన్నారు. పర్యటన వివరాలను ఇరు పక్షాలు వెల్లడించలేదు. ముకేశ్ అంబానీ తన భార్య నీతా అంబానీ, పిల్లలు ఇషా, అనంత్‌తో కలిసి రూబియోకు స్వాగతం పలికారని పర్యటన గురించి తెలిసిన వ్యక్తులు తెలిపారు. జామ్‌నగర్ ద్వారా పశ్చిమార్ధగోళ ముడి చమురును భారీ స్థాయిలో డీజిల్‌గా మార్చుకునే అవకాశం అమెరికాకు లభిస్తోందని, మధ్యంతర ఎన్నికలకు ముందు ఇది కీలకమని విశ్లేషకులు పేర్కొన్నారు. అమెరికాలో పెట్టుబడిదారుగా, ప్రధాన ఇంధన కొనుగోలుదారుగా రిలయన్స్ పాత్రకు రూబియో పర్యటన గుర్తింపు ఇచ్చిందని వారు అన్నారు.

జామ్‌నగర్ రిఫైనరీలో అనంత్ అంబానీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో, భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియోగోర్

వంతారాలో పర్యటన

రిలయన్స్ ఇండస్ట్రీస్, రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వంతారా జంతు రక్షణ, పునరావాస, సంరక్షణ కేంద్రాన్ని కూడా రూబియో సందర్శించారు. 3,000 ఎకరాల్లో విస్తరించిన ఈ కేంద్రం రిఫైనరీ సముదాయంలోని గ్రీన్ బెల్ట్‌లో ఉంది. జామ్‌నగర్‌లోని ధీరూభాయ్ అంబానీ గ్రీన్ ఎనర్జీ గిగా సముదాయాన్నీ రూబియో సందర్శించారు. సౌర విద్యుత్, నిల్వ వ్యవస్థలు, ఇంధన కణాలు, ఎలక్ట్రోలైజర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్ విభాగాలతో ఇది రిలయన్స్ సమీకృత స్వచ్ఛ ఇంధన తయారీ కేంద్రంగా ఉంది. 5,000 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ సముదాయానికి రూ.75,000 కోట్లు ఖర్చవుతుందని రిలయన్స్ అంచనా వేసింది

ట్రంప్ హయాంలో 3 లక్షల వీసాలు రద్దు

భారతీయుల వాటాపై
అధికారిక గణాంకాలు
వెల్లడించని అమెరికా ప్రభుత్వం

వాషింగ్టన్ / న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో విడత పాలనలో 3 లక్షలకు పైగా వీసాలు రద్దు చేసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ మంగళవారంనాడు తెలిపింది. 2025 జనవరిలో ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేరాలు, ప్రజాభద్రతకు ముప్పు, వీసా నిబంధనల ఉల్లంఘన, మోసపూరిత సమాచారంతో వీసాలు పొందడం వంటి కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు. 2026 ఆగస్టు 10 నాటికి 1.75 లక్షలకు పైగా వీసాలు రద్దయ్యాయని విదేశాంగ శాఖ తెలిపింది. సెప్టెంబరు చివరికి ఈ సంఖ్య 2.50 లక్షలకు చేరినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. అక్టోబర్ 20న 3 లక్షల మార్కును దాటినట్లు ప్రకటించారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇంత వేగంగా వీసాలు రద్దు చేయలేదని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పిగాట్ అన్నారు. చట్టాలు ఉల్లంఘించేవారు, మోసాలకు పాల్పడేవారు, దేశ భద్రతకు ముప్పుగా ఉన్నవారిపై ఉపేక్ష ఉండదని చెప్పారు.

ప్రధాన కారణాలు

దాడులు, హింసాత్మక నేరాలు, మద్యం మత్తులో వాహనాలు నడపడం (డీయూఐ), దరఖాస్తుల్లో తప్పుడు సమాచారం లేదా నకిలీ పత్రాలు, వీసా షరతుల ఉల్లంఘన, ప్రజా లేదా జాతీయ భద్రతకు ముప్పుగా భావించిన కార్యకలాపాలు వీసా రద్దుకు కారణాలుగా పేర్కొన్నారు. 2025లో రద్దైన వీసాల్లో సుమారు 25 శాతం దాడులు లేదా వాటికి సంబంధించిన నేరాలతో, 22 శాతం డీయూఐ కేసులతో సంబంధం ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. దొంగతనాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం లేదా పంపిణీ కేసులనూ ప్రస్తావించాయి.

బర్త్ టూరిజంపైనా నిఘా

అమెరికాలో బిడ్డకు జన్మనివ్వడం ద్వారా పౌరసత్వం పొందే అవకాశాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రయాణించడాన్ని బర్త్ టూరిజం అంటారు. దీనికి పాల్పడినట్లు లేదా సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులకు సంబంధించిన కనీసం 4,000 వీసాలు రద్దయ్యాయని వార్తా సంస్థలు తెలిపాయి. దరఖాస్తుల్లో తప్పుడు వివరాలు, ప్రయాణ ఉద్దేశాన్ని తప్పుగా వెల్లడించడంపైనా అధికారులు దృష్టి సారిస్తున్నారు.

విద్యార్థులు, ఉద్యోగులకు సూచనలు

విద్యార్థి, పర్యాటక, ఉద్యోగ వీసాల నిబంధనల అమలును అధికారులు కఠినతరం చేస్తున్నారని వార్తా కథనాలు పేర్కొన్నాయి. సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనను విస్తరించినట్లు కూడా తెలిపాయి. అయితే ప్రతి విదేశీ విద్యార్థి లేదా ఉద్యోగి వీసా ప్రమాదంలో ఉందని భావించాల్సిన అవసరం లేదని కథనం పేర్కొంది. వీసా షరతులు, విద్యాసంస్థలో నమోదు, ఉద్యోగ అనుమతులు, పిటిషన్ వివరాలు, ఇతర పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలి. తప్పుడు సమాచారం ఇవ్వకూడదు. రద్దు నోటీసు వస్తే అమెరికా అధికారులను లేదా అర్హత కలిగిన ఇమిగ్రేషన్ న్యాయ నిపుణులను సంప్రదించాలి.

భారతీయుల వాటాపై స్పష్టత లేదు

హెచ్1బీ, ఎఫ్1, బీ1/బీ2 వీసాలపై వెళ్లే భారతీయ విద్యార్థులు, ఐటీ నిపుణులు, పరిశోధకులు, ఇతర వృత్తి నిపుణులపై ప్రభావం ఎంతన్నది అమెరికా ప్రభుత్వం వెల్లడించలేదు. అందువల్ల రద్దయిన వీసాల్లో అత్యధికంగా భారతీయులే ఉన్నారని చెప్పడం సాధ్యం కాదు. జాతీయత, వీసా కేటగిరీ, కారణాలవారీగా అధికారిక వివరాలు అవసరం. మానవ హక్కుల సంఘాలు, వలసదారుల హక్కుల కోసం పనిచేసే సంస్థలు ఈ చర్యల్లో న్యాయపరమైన ప్రక్రియ, వ్యక్తిగత హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాయి.

ఢిల్లీలో వాయు కాలుష్యం

తొలి దశ ఆంక్షలు అమలులోకి

న్యూఢిల్లీ: ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత 'అధ్వాన్నం' స్థాయికి పడిపోవడంతో వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) బుధవారం గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) మొదటి దశ ఆంక్షలను అమల్లోకి తెచ్చింది. అక్టోబరు 20న ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 179గా ఉండగా, అక్టోబరు 21న మధ్యాహ్నం 2 గంటలకు 244కు పెరిగిందని సీఏక్యూఎం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో గాలి నాణ్యత 'మోస్తరు' స్థాయి నుంచి 'అధ్వాన్నం' స్థాయికి చేరిందని పేర్కొంది. రానున్న రోజుల్లోనూ ఏక్యూఐ ఇదే స్థాయిలో కొనసాగే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ అంచనా వేసినట్లు వెల్లడించింది. గ్రాప్1 ఆంక్షల్లో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బహిరంగ ఆహార విక్రయ కేంద్రాల్లోని తందూర్లకు ఇంధనంగా బొగ్గు, కట్టెల వినియోగంపై నిషేధం విధిస్తారు. డీజిల్ జనరేటర్లను అత్యవసర లేదా తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే వినియోగించేందుకు అనుమతిస్తారు.

ఎయిర్‌పోర్టులో పంజాబ్ సీఎం మాన్ 3 గంటల నిర్బంధం

రూ.50వేల చలాన్ విధించారని ఆప్ ఆరోపణ

న్యూఢిల్లీ: పారిస్ నుంచి తిరిగి వచ్చిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌ను ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దాదాపు 3 గంటలు ఆపారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. ఆయనకు రూ.50 వేల చలాన్ విధించారని పేర్కొంది. మాన్ విదేశీ పర్యటనలకు రాజకీయ అనుమతి ఇవ్వకుండా కేంద్రం పదేపదే నిరాకరించిన అంశంతో ఈ ఘటనకు సంబంధం ఉందని తెలిపింది. మాన్ పారిస్ నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నప్పుడు సామాను ఇంకా వస్తోందని, తనిఖీ చేస్తున్నామని చెప్పి ఉద్దేశపూర్వకంగా 3 గంటలు ఆపారని పంజాబ్ ఆప్ మీడియా ఇన్‌చార్జి బల్తేజ్ పన్ను ఆరోపించారు. సామాను వాహనంలో పెట్టుకుని వెళ్లేందుకు సిద్ధమైన సమయంలో అధికారులు ఆయన వద్దకు వచ్చి 'పైస్థాయి నుంచి తీవ్ర ఒత్తిడి ఉంది' అని చెప్పినట్టు తెలిపారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎయిర్‌పోర్టులో 3 గంటలు ఆపిన సందర్భం ఉందా? రూ.50 వేల చలాన్ విధించి అవమానించిన సందర్భం ఉందా? అని ప్రశ్నించారు. పంజాబ్ ఉత్పత్తుల ప్రచారం కోసం పారిస్ వెళ్లిన మాన్‌ను ఎయిర్‌పోర్టులో వేచి ఉండేలా చేశారని ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా ఆరోపించారు. కేంద్రం అహంకారం అంతం కావాలని, రావణుడి అహంకారం కూడా దసరా రోజున అంతమైందని వ్యాఖ్యానించారు. అయితే చలాన్ ఎందుకు విధించారో ఆప్ స్పష్టం చేయలేదు.

మణిపూర్‌లోని నిర్జన గ్రామంలో ఇళ్లకు నిప్పు

కుకీ–నాగా ఘర్షణలతో మళ్లీ ఉద్రిక్తత

ఇంఫాల్: మణిపూర్‌లోని కమ్జోంగ్ జిల్లాలో ఖాళీగా ఉన్న ఓ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు పలు ఇళ్లకు నిప్పంటించారు. దీంతో ఆ ప్రాంతంలో మళ్లీ ఉద్రిక్తత నెలకొంది. చస్సాడ్ గ్రామానికి సమీపంలోని ఖోయికాయ్ కుకీ గ్రామానికి ఉదయం 5.30 గంటల ప్రాంతంలో అనుమానిత మిలిటెంట్లు నిప్పుపెట్టినట్లు పోలీసులు తెలిపారు. కుకీ, నాగా వర్గాల మధ్య ఘర్షణలు తీవ్రం కావడంతో గ్రామస్థులు వెళ్లిపోవడంతో ఆ గ్రామం ఖాళీగా ఉందని చెప్పారు. నష్టం ఎంతమేరకు జరిగిందో, ఈ ఘటనకు పాల్పడిన వారి వివరాలేమిటో ఇంకా నిర్ధారించలేదని తెలిపారు. మణిపూర్‌లో ఈ ఏడాది ఆరంభం నుంచి ఈ రెండు గిరిజన వర్గాల మధ్య జరుగుతున్న ఘర్షణల్లో 50 మందికి పైగా మృతి చెందగా, డజన్ల కొద్దీ ఇళ్లు దగ్ధమయ్యాయి. హింస ప్రభావిత జిల్లాల్లో తమెంగ్‌లాంగ్, నోనీ, కాంగ్‌పోక్పి, ఉఖ్రుల్, కమ్జోంగ్ ఉన్నాయి.

ఐడిబిఐ బ్యాంక్ ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
[illegible] నం.2/బి, డోర్ నం.8-2-269/11/ఎ, ఎ1 & ఎ2, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, పిన్‌కోడ్-500034, తెలంగాణ. ల్యాండ్ లైన్ నం.1 040-45056120/21/22/23/24/25
సవరణ
తేది: 20-10-2025న ఈ దినపత్రికలో ప్రచురించబడిన, మా "లాకర్ బ్రేక్ ఓపెన్ నోటీసు" అనే ఈ ప్రకటనలోని మా బ్రాంచ్ అడ్రసు "ఎల్.బి.నగర్ బ్రాంచ్, ప్లాట్ నం.15 మరియు 28, [illegible] ప్రక్కన, ఎల్.బి.నగర్ రింగ్ రోడ్, మన్సూరాబాద్ సర్కిల్, హైదరాబాద్-500074"కు బదులుగా "బంజారా హిల్స్, హైదరాబాద్: [illegible] ప్లాజా, ప్లాట్ నం.2/బి, డోర్ నం.8-2-269/11/ఎ, ఎ/1 & ఎ/2, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, పిన్‌కోడ్-500034, తెలంగాణ. ల్యాండ్ లైన్ నం.1: 040-45056120/21/22/23/24/25" అని చదువుకోగలరు. ఇతర అన్ని వివరాలు యథావిధిగా ఉంటాయి.
తేది: 21-10-2025, ప్రదేశం: బంజారాహిల్స్, హైదరాబాద్ సం/- అధీకృత అధికారి

హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HeroHousing Finance
సంప్రదింపు చిరునామా : 1వ అంతస్తు, ప్లాట్-1, [illegible], నం-4, ఫేజ్-3, [illegible], సంగారెడ్డి, తెలంగాణ-502001.
రిజిస్టర్డ్ ఆఫీస్ : 09, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ - 110057.
ఫోన్ : 011 49267000, టోల్ ఫ్రీ నంబర్ : 1800 212 8800, ఈమెయిల్: customer.care@herohfl.com
వెబ్‌సైట్ : www.herohousingfinance.com / CIN: U65192DL2016PLC30148
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(1) తో చదువబడుతూ, అనుబంధం - 4 ప్రకారం)
[illegible]

రుణ ఖాతా నెం.	ఆబ్లిగర్(లు)/ చట్టబద్ధవారసులు/ చట్టబద్ధ ప్రతినిధు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	స్వాధీనత తేదీ (నిర్మాణాత్మక/ భౌతికంగా)
HHFSAGHOU 24000049939	[illegible]	15 మే, 2026 తేది: 15.05.2026 నాటికి రూ. 24,19,304/-	17.10.2026 (లాంఛనప్రాయ)

సెక్యూర్డ్ ఆస్తులు/ స్థిరాస్తుల వివరాలు: సంగారెడ్డి మండలం & జిల్లా, [illegible] గ్రామం వద్దగల 259.53 చ.గ.లు లేదా దానికి సమానమైన 216.99 చ.మీ.ల విస్తీర్ణముతో కూలగొట్టబడిన ఇం.నం.7-38/9 ప్లాట్ స్థలం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: [illegible], దక్షిణం: [illegible], తూర్పు: రోడ్డు, పడమర: [illegible].
తేది: 22.10.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సంగారెడ్డి హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హోమ్ లోన్ సెంటర్ - హిమాయత్‌నగర్,
హోమ్ లోన్ సెంటర్ - హిమాయత్‌నగర్, 2వ అంతస్తు, సిసిపిఎల్ స్టెర్లింగ్ బిల్డింగ్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. ఇమెయిల్: sbi.17894@sbi.co.in
అనుబంధము-IV A (రూల్ 8(6) లోని నిబంధనలను చూడుము)
ఆస్తి ఈ-వేలం అమ్మకం కోసం బహిరంగ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) తో నిబంధనలతో చదవబడుతూ బ్యాంకుకు కుదవపెట్టిన / తనఖాపెట్టిన స్థిరాస్తి అమ్మకం.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జ్ చేయబడిన దానిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తము తేది: 21.10.2026 నాటికి రూ. 98,37,095/- (రూపాయలు తొంభై ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల తొంభై ఐదు మాత్రమే) + అంగీకార రేటు వంతున వడ్డీ మరియు అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు, వగైరాలతో శ్రీమతి మంద నిర్మల జ్యోతి భర్త శ్రీ మంద జయ రాజు & శ్రీ మంద జయ రాజు తండ్రి శ్రీ మంద రామారావు, డి.నం.16-11-20/6/3, ఫ్లాట్ నం. 302, [illegible] అపార్ట్‌మెంట్స్, సలీమ్ నగర్ కాలనీ, సాయిబాబా దేవాలయం ప్రక్కన, మలక్‌పేట, అంబర్‌పేట్, హైదరాబాద్-500036. ఖాతా నెం: 38881078788, 38909654361 వారి నుండి రాబట్టుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" "అది అలానే" "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన" 11.11.2026 న అమ్మబడును.
ఆస్తి వివరాలు: హయత్‌నగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో, హయత్‌నగర్ సర్కిల్, జిహెచ్ఎంసిలోని బ్లాక్ నం.11, వార్డు నం.4 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, [illegible] హయత్‌నగర్ గ్రామంలో సాయి మాధవ్ ఎన్‌క్లేవ్ వద్దగల సర్వే నం.లు 137 మరియు 138 లో 1825 చ.అ.ల. బిల్టప్ ఏరియా కలిగి ఉండి ఆర్‌సిసి రూఫ్‌తో 233 చ.గ.లు లేదా 194.78 చ.మీ.ల. విస్తీర్ణం ప్లాట్ నం.28 పై నిర్మించబడిన నివాస గృహము యావత్తు. సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నం.29, దక్షిణం: పొరుగు వారి ప్లాట్లు, తూర్పు: ప్లాట్ నం.39, పడమర: 30' వెడల్పు రోడ్డు.
ఆస్తి ఐడి : SBIN1789403

రిజర్వు ధర	బయానా	బిడ్డు పెంపుదల	వేలం తేది	వేలం సమయం
Rs. 76,25,000/-	Rs. 7,62,500/-	Rs. 25,000/-	11-11-2026	[illegible]

ఆస్తి తనిఖీ తేది & సమయం : 09.11.2026 వరకు ముందస్తు అనుమతితో ఉ.11.00 గంIల నుండి సా.04.00 గంIల మధ్య
బయానా దాఖలుకు తేది : బయానాను 10.11.2026 న సా.04.00 గం.లలోగా తప్పనిసరిగా దాఖలు చేయాలి
ఆస్తి తదుపరి వివరాల కోసం సంప్రదించండి : శ్రీ కృష్ణ ఏజెన్సీ, శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు : 9154043888, 9000245228.
బయానా చెల్లింపు: బిడ్డర్లు తమ మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ ఉపయోగించి https://BAANKNET.com లో నమోదు చేసుకోవాలి. ఇ-కెవైసిలో భాగంగా, సిస్టమ్ ద్వారా పత్రాలు ధృవీకరించబడతాయి. వేలం వేయాలనుకునే బిడ్డర్లు/కొనుగోలుదారులు, వేలం సమయానికి చాలా ముందుగా లేదా వేలం సమయంలో, తమ బయానా మొత్తాన్ని ఆన్‌లైన్ పద్ధతిలో (అనగా NEFT/ట్రాన్స్‌ఫర్/ యుపిఐ/ నెట్ బ్యాంకింగ్) తమ గ్లోబల్ బయానా వాలెట్‌కు బదిలీ చేసుకోవాలి. గ్లోబల్ ఇఎండి వ్యాలెట్‌లో బయానా మొత్తం లేకపోతే సిస్టమ్ సదరు బిడ్డును అనుమతించదు. రిజిస్ట్రేషన్, కెవైసి డాక్యుమెంట్ల పరిశీలన మరియు వ్యాలెట్‌లో బయానా బదిలీని వేలం కంటే ముందుగా పూర్తిచేయవలెను. బిడ్డర్లు ఒకటి లేదా అన్ని ఆస్తుల కొరకు ఆఫర్లు ఇవ్వబడును. అతని వ్యాలెట్‌లో తగినంత బయానా ఉంచిన తరువాత ఆసక్తి గల బిడ్డరు ఇ-వేలం తేదీన బిడ్ వేయగలరు. బిడ్డర్ల యొక్క గ్లోబల్ వ్యాలెట్‌లో బిడ్డింగ్ సమయంలో తగిన బ్యాలెన్స్ (>=EMD మొత్తం) ఉంచవలెను. ఒక ఆస్తి కంటే ఎక్కువ ఆఫర్లు చేసినట్లయితే ఒక్కొక్క ఆస్తి కొరకు బయానా డిపాజిట్ చేయవలెను.
గమనిక : పైన పేర్కొన్నప్పటికీ కాబోయే కొనుగోలుదారులు వేలంలో పాల్గొనే ముందు తమ సొంత స్వతంత్ర విచారణలు చేసుకోవలసిందిగా సూచించబడుతున్నారు.
నియమ మరియు నిబంధనలు : 1) అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి తదుపరి వివరాలు లేదా ఏదేని స్పష్టీకరణల కొరకు కాబోయే బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్ఎల్‌సి హిమాయత్ నగర్, హైదరాబాద్ -500029, పై సంప్రదించవచ్చును, బిడ్డర్లు బ్యాంకు వారి అధీకృత అధికారి సెల్ నం.లు 7331134966 లేదా 9100070236 పై సంప్రదించవచ్చును Help line +918291220220, e-mail-support.BAANKNET@psballiance.com, వారిని కూడా ఇ-వేలం తేదీ కంటే ముందుగా సంప్రదించవలెను.
2) అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి వెబ్‌సైట్ 1. https://bank.sbi/, www.sbi.co.in, 2. https://BAANKNET.com లలో ఏర్పాటు చేయబడిన లింక్ రిఫర్ చేయగలరు.
3) గమనిక : ఇ-వేలం తేదీలోగా పూర్తిగా బకాయి మొత్తాలను చెల్లించనిచో పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణము యొక్క రుణగ్రహీత/ హామీదారులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద పేర్కొనబడిన రూల్స్/నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడుతుంది.
తేది: 21.10.2026, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హోమ్ లోన్ సెంటర్ - హిమాయత్‌నగర్,
హోమ్ లోన్ సెంటర్ - హిమాయత్‌నగర్, 2వ అంతస్తు, సిసిపిఎల్ స్టెర్లింగ్ బిల్డింగ్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. ఇమెయిల్: sbi.17894@sbi.co.in
అనుబంధము-IV A (రూల్ 8(6) లోని నిబంధనలను చూడుము)
ఆస్తి ఈ-వేలం అమ్మకం కోసం బహిరంగ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) తో నిబంధనలతో చదవబడుతూ బ్యాంకుకు కుదవపెట్టిన / తనఖాపెట్టిన స్థిరాస్తి అమ్మకం.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జ్ చేయబడిన దానిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తము తేది: 21.10.2026 నాటికి రూ. 29,37,131/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల నూట ముప్పై ఒక్కటి మాత్రమే) + అంగీకార రేటు వంతున వడ్డీ మరియు అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు, వగైరాలతో శ్రీ రాచమల్ల శివ కుమార్ తండ్రి శ్రీ రాచమల్ల మల్లికార్జునయ్య, నివాస చిరునామా: ఇంటి నం.3-4-39/ఏ/1, నేతాజీ నగర్, రామంతపూర్, అంబర్‌పేట్, వాటర్ ట్యాంక్ దగ్గర, ఉప్పల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ 500013. ఖాతా నెం: 40402677466, 40402639293 వారి నుండి రాబట్టుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" "అది అలానే" "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన" 10.11.2026 న అమ్మబడును.
ఆస్తి వివరాలు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పీర్జాదిగూడ గ్రామం, శంకర్‌నగర్, బ్లాక్ నెం.7, వార్డు నెం.26 వద్ద గల సర్వే నెం.లు : 76లో ప్లాట్ నెం.లు 3 & 4పై నిర్మించబడిన 801.12 చ.గ.లు లేదా 669.73 చ.మీ.ల విస్తీర్ణం గల మొత్తం భూమిలో 33.33 చ.గ.లు లేదా 27.86 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ.అ.ల కారు పార్కింగ్ ఏరియా మరియు 1017 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి (కామన్ ఏరియాలతో కలిపి) కళ మరియు జయ నిలయంలో మున్సిపల్ డోర్ నెం. 7-93/3/1/305 (అసెస్‌మెంట్ నెం.1198005042) గల 3వ అంతస్తులో నెం.305 గల నివాస ఫ్లాట్ యావత్తు. 801.12 చ.గ.ల మొత్తం విస్తీర్ణం గల భూమి సరిహద్దులు : ఆస్తి సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.లు 1 & 2, దక్షిణం : ప్లాట్ నెం.5, తూర్పు : పొరుగువారి భూమి, పడమర : 20' అడుగుల వెడల్పు రోడ్. 3వ అంతస్తులో ఫ్లాట్ నెం.305 సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : కారిడార్, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : కారిడార్.
ఉప్పల్ ఎస్ఆర్ఓ, వద్ద రిజిస్టర్ చేయబడిన సేల్ డీడ్ నెం.14057/2021, తేది : 03.09.2021 ప్రకారం శ్రీ రాచమల్ల శివ కుమార్ తండ్రి శ్రీ రాచమల్ల మల్లికార్జునయ్య కు చెందిన ఆస్తి.
ఆస్తి ఐడి : SBIN1789402

రిజర్వు ధర	బయానా	బిడ్డు పెంపుదల	వేలం తేది	వేలం సమయం
Rs. 30,57,000/-	Rs. 3,05,700/-	Rs. 25,000/-	10-11-2026	[illegible]

ఆస్తి తనిఖీ తేది & సమయం : 08.11.2026 వరకు ముందస్తు అనుమతితో ఉ.11.00 గంIల నుండి సా.04.00 గంIల మధ్య
బయానా దాఖలుకు తేది : బయానాను 09.11.2026 న సా.04.00 గం.లలోగా తప్పనిసరిగా దాఖలు చేయాలి
ఆస్తి తదుపరి వివరాల కోసం సంప్రదించండి : శ్రీ కృష్ణ ఏజెన్సీ, శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు : 9154043888. 9000245228.
బయానా చెల్లింపు: బిడ్డర్లు మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చే అమలు చేయబడుతున్న విధానం ప్రకారం వేలం తేదీ కంటే ముందుగా అవసరమైన కెవైసి డాక్యుమెంట్లు మరియు రిజిస్ట్రేషన్ రుసుము ఏర్పాటు చేయడం ద్వారా https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా తమంతట తాము రిజిస్టర్ చేసుకోవలెను. గ్లోబల్ ఇఎండి వ్యాలెట్‌లో బయానా మొత్తం లేకపోతే సిస్టమ్ సదరు బిడ్డును అనుమతించదు. రిజిస్ట్రేషన్, కెవైసి డాక్యుమెంట్ల పరిశీలన మరియు వ్యాలెట్‌లో బయానా బదిలీని వేలం కంటే ముందుగా పూర్తిచేయవలెను. బిడ్డర్లు ఒకటి లేదా అన్ని ఆస్తుల కొరకు ఆఫర్లు ఇవ్వబడును. అతని వ్యాలెట్‌లో తగినంత బయానా ఉంచిన తరువాత ఆసక్తి గల బిడ్డరు ఇ-వేలం తేదీన బిడ్ వేయగలరు. బిడ్డర్ల యొక్క గ్లోబల్ వ్యాలెట్‌లో బిడ్డింగ్ సమయంలో తగిన బ్యాలెన్స్ (>=EMD మొత్తం) ఉంచవలెను. ఒక ఆస్తి కంటే ఎక్కువ ఆఫర్లు చేసినట్లయితే ఒక్కొక్క ఆస్తి కొరకు బయానా డిపాజిట్ చేయవలెను.
గమనిక : పైన పేర్కొన్నప్పటికీ కాబోయే కొనుగోలుదారులు వేలంలో పాల్గొనే ముందు తమ సొంత స్వతంత్ర విచారణలు చేసుకోవలసిందిగా సూచించబడుతున్నారు.
నియమ మరియు నిబంధనలు : 1) అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి తదుపరి వివరాలు లేదా ఏదేని స్పష్టీకరణల కొరకు కాబోయే బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్ఎల్‌సి హిమాయత్ నగర్, హైదరాబాద్ -500029, పై సంప్రదించవచ్చును, బిడ్డర్లు బ్యాంకు వారి అధీకృత అధికారి సెల్ నం.లు 7331134966 లేదా 9100070236 పై సంప్రదించవచ్చును Help line +918291220220, e-mail-support.BAANKNET@psballiance.com, వారిని కూడా ఇ-వేలం తేదీ కంటే ముందుగా సంప్రదించవలెను.
2) అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి వెబ్‌సైట్ 1. https://bank.sbi/, www.sbi.co.in, 2. https://BAANKNET.com లలో ఏర్పాటు చేయబడిన లింక్ రిఫర్ చేయగలరు.
3) గమనిక : ఇ-వేలం తేదీలోగా పూర్తిగా బకాయి మొత్తాలను చెల్లించనిచో పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణము యొక్క రుణగ్రహీత/ హామీదారులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద పేర్కొనబడిన రూల్స్/నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడుతుంది.
ఖాతా నం. 42387172830 ప్రకారం మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ఇన్‌స్టా టాప్‌అప్ లోన్ కూడా వినియోగించుకున్నారని గమనించగలరు. SARFAESI చట్టం 2002 క్రింద షెడ్యూల్ లో తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం / వేలం జరిగిన పిదప స్వీకరించిన ఏదైన మిగులు ఇన్‌స్టా టాప్‌అప్ లోన్ ఖాతా నం. 42387172830 కు అర్హత రాబడులు డిపాజిట్ చేయుటకు లోబడి ఉండును.
తేది: 21.10.2026, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా